StudentBounty.com

Test Paper : **III**

Test Subject : **PUBLIC ADMINISTRATION**

Test Subject Code : **A-21-03**

Test Booklet Serial No. : ____________

OMR Sheet No. : ____________

Hall Ticket No. | | | | | | | | | |

(Figures as per admission card)

**Name & Signature of Invigilator**

Name : ____________ Signature : ____________

**Paper : III**

**Subject : PUBLIC ADMINISTRATION**

Time : 2 Hours 30 Minutes

Maximum Marks : 150

Number of Pages in this Booklet : **24**

Number of Questions in this Booklet : **75**

## Instructions for the Candidates

1. Write your Hall Ticket Number in the space provided on the top of this page.
2. This paper consists of seventy five multiple-choice type of questions.
3. At the commencement of examination, the question booklet will be given to you. In the first 5 minutes, you are requested to open the booklet and compulsorily examine it as below :
   - (i) To have access to the Question Booklet, tear off the paper seal on the edge of this cover page. Do not accept a booklet without sticker-seal and do not accept an open booklet.
   - (ii) **Tally the number of pages and number of questions in the booklet with the information printed on the cover page. Faulty booklets due to pages/questions missing or duplicate or not in serial order or any other discrepancy should be got replaced immediately by a correct booklet from the invigilator within the period of 5 minutes. Afterwards, neither the Question Booklet will be replaced nor any extra time will be given.**
   - (iii) After this verification is over, the Test Booklet Number should be entered in the OMR Sheet and the OMR Sheet Number should be entered on this Test Booklet.
4. Each item has four alternative responses marked (A), (B), (C) and (D). You have to darken the circle as indicated below on the correct response against each item.

   **Example** : (A) (B) ● (D)

   where (C) is the correct response.
5. Your responses to the items are to be indicated in the **OMR Sheet given to you**. If you mark at any place other than in the circle in the Answer Sheet, it will not be evaluated.
6. Read instructions given inside carefully.
7. Rough Work is to be done in the end of this booklet.
8. If you write your name or put any mark on any part of the OMR Answer Sheet, except for the space allotted for the relevant entries, which may disclose your identity, you will render yourself liable to disqualification.
9. You have to return the test question booklet and OMR Answer Sheet to the invigilators at the end of the examination compulsorily and must not carry it with you outside the Examination Hall.
10. **Use only Blue/Black Ball point pen.**
11. **Use of any calculator or log table etc., is prohibited.**
12. **There is no negative marks for incorrect answers.**

## అభ్యర్థులకు సూచనలు

1. ఈ పుట పై భాగంలో ఇవ్వబడిన స్థలంలో మీ హాల్ టికెట్ నంబరు రాయండి.
2. ఈ ప్రశ్న పత్రము డెభ్బైఐదు బహుళైచ్ఛిక ప్రశ్నలను కలిగి ఉంది.
3. పరీక్ష ప్రారంభమున ఈ ప్రశ్నాపత్రము మీకు ఇవ్వబడుతుంది. మొదటి ఐదు నిమిషములలో **ఈ ప్రశ్నాపత్రమును తెరిచి కింద తెలిపిన అంశాలను తప్పనిసరిగా సరిచూసుకోండి.**
   - (i) ఈ ప్రశ్న పత్రమును చూడడానికి కవర్‌పేజి అంచున ఉన్న కాగితపు సీలును చించండి. స్టిక్కర్ సీలులేని మరియు ఇదివరకే తెరిచి ఉన్న ప్రశ్నాపత్రమును మీరు అంగీకరించవద్దు.
   - (ii) **కవరు పేజి పై ముద్రించిన సమాచారం ప్రకారం ఈ ప్రశ్నపత్రములోని పేజీల సంఖ్యను మరియు ప్రశ్నల సంఖ్యను సరిచూసుకోండి. పేజీల సంఖ్యకు సంబంధించి గానీ లేదా సూచించిన సంఖ్యలో ప్రశ్నలు లేకపోవుట లేదా నిజప్రతి కాకపోవుట లేదా ప్రశ్నలు క్రమపద్ధతిలో లేకపోవుట లేదా ఏవైనా తేడాలుండుట వంటి దోషపూరితమైన ప్రశ్న పత్రాన్ని వెంటనే మొదటి ఐదు నిమిషాల్లో పరీక్షా పర్యవేక్షకునికి తిరిగి ఇచ్చివేసి దానికి బదులుగా సరిగ్గా ఉన్న ప్రశ్నపత్రాన్ని తీసుకోండి. తదనంతరం ప్రశ్నపత్రము మార్చబడదు అదనపు సమయం ఇవ్వబడదు.**
   - (iii) పై విధంగా సరిచూసుకొన్న తర్వాత ప్రశ్నాపత్రం సంఖ్యను OMR పత్రము పై అదేవిధంగా OMR పత్రము సంఖ్యను ఈ ప్రశ్నాపత్రము పై నిర్దిష్టస్థలంలో రాయవలెను.
4. ప్రతి ప్రశ్నకు నాలుగు ప్రత్యామ్నాయ ప్రతిస్పందనలు (A), (B), (C) మరియు (D) లుగా ఇవ్వబడ్డాయి. ప్రతిప్రశ్నకు సరైన ప్రతిస్పందనను ఎన్నుకొని కింద తెలిపిన విధంగా OMR పత్రములో ప్రతి ప్రశ్నా సంఖ్యకు ఇవ్వబడిన నాలుగు వృత్తాల్లో సరైన ప్రతిస్పందనను సూచించే వృత్తాన్ని బాల్ పాయింట్ పెన్‌తో కింద తెలిపిన విధంగా పూరించాలి.

   **ఉదాహరణ :** (A) (B) ● (D)

   (C) సరైన ప్రతిస్పందన అయితే
5. ప్రశ్నలకు ప్రతిస్పందనలను ఈ ప్రశ్నపత్రముతో ఇవ్వబడిన OMR పత్రము పైన ఇవ్వబడిన వృత్తాల్లోనే పూరించి గుర్తించాలి. అలాకాక సమాధాన పత్రంపై వేరొక చోట గుర్తిస్తే మీ ప్రతిస్పందన మూల్యాంకనం చేయబడదు.
6. ప్రశ్న పత్రము లోపల ఇచ్చిన సూచనలను జాగ్రత్తగా చదవండి.
7. చిత్తుపనిని ప్రశ్నపత్రము చివర ఇచ్చిన ఖాళీస్థలములో చేయాలి.
8. OMR పత్రము పై నిర్ణీత స్థలంలో సూచించవలసిన వివరాలు తప్పించి ఇతర స్థలంలో మీ గుర్తింపును తెలిపే విధంగా మీ పేరు రాయడం గానీ లేదా ఇతర చిహ్నాలను పెట్టడం గానీ చేసినట్లయితే మీ అనర్హతకు మీరే బాధ్యులవుతారు.
9. పరీక్ష పూర్తయిన తర్వాత మీ ప్రశ్నపత్రాన్ని మరియు OMR పత్రాన్ని తప్పనిసరిగా పరీక్షపర్యవేక్షకుడికి ఇవ్వాలి. వాటిని పరీక్ష గది బయటకు తీసుకువెళ్లకూడదు.
10. **నీలి/నల్ల రంగు బాల్ పాయింట్ పెన్ మాత్రమే ఉపయోగించాలి.**
11. **లాగరిథమ్ టేబుల్స్, క్యాలిక్యులేటర్‌లు, ఎలక్ట్రానిక్ పరికరాలు మొదలగునవి పరీక్షగదిలో ఉపయోగించడం నిషేధం.**
12. **తప్పు సమాధానాలకు మార్కుల తగ్గింపు లేదు.**

StudentBounty.com

StudentBounty.com

# PUBLIC ADMINISTRATION

ప్రభుత్వపాలన

## Paper – III

పేపర్ – III

1. Which one of the following is not the characteristic of the 'ideal type' bureaucracy as propounded by Max Weber ?
   (A) Officials are organized in a hierarchy of office
   (B) Legal authority
   (C) Merit based selection
   (D) Administration function on personal obligation

2. Who provided the following perspectives of public in Public Administration ?
   1. Public as interest group
   2. Public as rational chooser
   3. Public as represented
   4. Public as customer
   5. Public as citizen

   (A) Ferrel Heady
   (B) Gabler
   (C) Simon H
   (D) George Fredrickson

3. Which one of the following is not true of Estimates Committee ?
   (A) To scrutinize the estimates
   (B) All members are drawn from Lok Sabha
   (C) Comptroller and Auditor General of India provides expert assistance
   (D) It suggests the form in which the estimates are to be presented

1. ఈ క్రింది వాటిలో ఏది మాక్స్ వెబర్ ప్రతిపాదించిన ఆదర్శ నమూనా ఉద్యోగిస్వామ్య లక్షణం కాదు ?
   (A) వ్యవస్థలోని ఉద్యోగులను క్రమానుగతశ్రేణి ప్రకారం ఉంచడం
   (B) న్యాయబద్ధమైన అధికారం
   (C) యోగ్యత ఆధారంగా ఎంపికచేయడం
   (D) వ్యక్తిగత ప్రయోజనాలను అనుగుణంగా పాలన పనిచేయడం

2. ఈ క్రింద పేర్కొన్న వాటిలో ప్రభుత్వ పాలనా శాస్త్రంలో ప్రజలకు సంబంధించిన దృక్పథాలను ఎవరు ప్రతిపాదించారు ?
   1. ఒత్తిడి సమూహంగా ప్రజలు
   2. హేతుబద్ధంగా ఎంపిక చేసే ప్రజలు
   3. ప్రాతినిధ్యం వహించే ప్రజలు
   4. వినియోగదారులుగా ప్రజలు
   5. పౌరులుగా ప్రజలు

   (A) ఫెరల్ హెడి
   (B) గాబ్లర్
   (C) సైమన్ హెచ్.
   (D) జార్జ్ ఫ్రెడ్రిక్‌సన్

3. ఈ క్రింది వాటిలో అంచనాల సంఘానికి సంబంధించి ఏది నిజం కాదు ?
   (A) అంచనాలను లోతుగా పరిశీలిస్తుంది
   (B) సభ్యులందరూ లోకసభ నుంచి ఎంచుకోబడతారు
   (C) భారతీయ కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ తగిన సహకారాన్ని అందిస్తాడు
   (D) అంచనాలను ఏ పద్ధతిలో తయారు చేయాలో సూచిస్తుంది

StudentBounty.com

4. "Indicative Planning" refers to
   1. Broad directions for development
   2. Long-term goals in specific areas
   3. Planning of the Public Sector

   (A) 1, 2, 3 (B) 2 and 3
   (C) 1 and 2 (D) 1 and 3

5. Judicial control over administration is exercised by
   1. Writs
   2. Adjudication
   3. Judicial review
   4. Public Interest Litigation

   (A) 1, 2 and 3 (B) 1, 2 and 4
   (C) 2, 3, 4 (D) 1, 3 and 4

6. **A** : District Collectors are the Principal Census Officers in their respective district.

   **R** : Census is a subject in the Union List of the Seventh Schedule of the Constitution of India.

   (A) Both A and R are true and R is the correct explanation of A
   (B) Both A and R are true but R is not the correct explanation of A
   (C) A is true but R is false
   (D) A is false but R is true

7. The President of India is elected by an electoral college comprising of
   (A) Members of Parliament
   (B) Elected Members of Parliament and Members of State Legislative Assembly
   (C) Members of Lok Sabha and Members of State Legislative Council
   (D) Members of Rajya Sabha and Members of State Legislative Assembly

4. "మార్గదర్శక ప్రణాళిక" ఏమి తెలుపుతుంది ?
   1. అభివృద్ధి కొరకు స్థూల నిర్దేశకత్వం
   2. ప్రత్యేక ప్రాంతాలలో దీర్ఘకాలిక లక్ష్యాలు
   3. ప్రభుత్వరంగ సంస్థల ప్రణాళిక

   (A) 1, 2, 3 (B) 2 మరియు 3
   (C) 1 మరియు 2 (D) 1 మరియు 3

5. పాలన పై న్యాయశాఖ వీటిచే నియంత్రణ చేస్తుంది
   1. రిట్లు
   2. న్యాయ సమ్మతమైన తీర్పు
   3. న్యాయ సమీక్ష
   4. ప్రజా ప్రయోజక వ్యాజ్యాలు

   (A) 1, 2 మరియు 3 (B) 1, 2 మరియు 4
   (C) 2, 3 మరియు 4 (D) 1, 3 మరియు 4

6. ఎ : జిల్లా కలెక్టర్లు తమ జిల్లాలకు సంబంధించి జనాభా లెక్కల సేకరణ ప్రధానాధికారులు

   ఆర్ : భారత రాజ్యాంగపు ఏడవ షెడ్యూల్‌లో జనాభా లెక్కల సేకరణ విషయాన్ని కేంద్ర జాబితాలో పొందుపరచబడినది

   (A) ఎ మరియు ఆర్ రెండూ సరియైనవే మరియు ఆర్, ఎ కు సరియైన వివరణ
   (B) ఎ మరియు ఆర్ రెండూ సరియైనవే. కాని ఆర్, ఎ కు సరియైన వివరణ కాదు
   (C) ఎ సరియైనది కాని ఆర్ తప్పు
   (D) ఎ తప్పు కాని ఆర్ సరియైనది

7. భారత రాష్ట్రపతి ఎలక్టోరల్ కాలేజి ద్వారా ఎన్నుకోబడతాడు. దీనిలో ఉండే సభ్యులు
   (A) పార్లమెంటు సభ్యులు
   (B) ఎన్నుకోబడిన పార్లమెంటు సభ్యులు మరియు రాష్ట్ర శాసన నిర్మాణ సభ సభ్యులు
   (C) లోకసభ సభ్యులు మరియు శాసన నిర్మాణమండలి సభ్యులు
   (D) రాజ్యసభ సభ్యులు మరియు రాష్ట్ర శాసన నిర్మాణ సభ సభ్యులు

StudentBounty.com

8. International Development Decade for Women is
   (A) 1975 – 1985
   (B) 1991 – 2001
   (C) 1980 – 1990
   (D) 2003 – 2013

9. The New Public Management gives emphasis to
   1. Voucher System
   2. Elimination of State
   3. Public-Private Partnership
   4. User Charges
   (A) 2, 3, 4
   (B) 1, 2, 3
   (C) 1, 3, 4
   (D) 1, 2, 4

10. Which of the following ideas was advanced by Marry Parker Follett ?
   (A) Deconstructive conflict
   (B) Organizational design
   (C) Constructive conflict
   (D) Unity of command

11. Motivation theory is not synonymous with behavioural theory. The motivation are only one class of determinants of behaviour. While behaviour is almost motivated, it is almost biologically, culturally and situationally determined as well".

   Identify the author of the above statement.
   (A) Likert R
   (B) Chris Argyris
   (C) Abraham Maslow
   (D) Kautilya

8. అంతర్జాతీయ మహిళా, అభివృద్ధి దశాబ్దం
   (A) 1975 – 1985
   (B) 1991 – 2001
   (C) 1980 – 1990
   (D) 2003 – 2013

9. నూతన ప్రభుత్వ నిర్వహణ దీనికి ప్రాముఖ్యతనిస్తుంది
   1. ఓచర్ పద్ధతి
   2. రాష్ట్ర నిర్మూలన
   3. ప్రభుత్వ – ప్రైవేటు భాగస్వామ్యం
   4. సేవా పన్నులు
   (A) 2, 3, 4
   (B) 1, 2, 3
   (C) 1, 3, 4
   (D) 1, 2, 4

10. ఈ క్రింది భావాలలో దేనిని మేరీ పార్కర్ ఫాలెట్ ప్రతిపాదించారు
   (A) అనిర్మాణాత్మక సంఘర్షణ
   (B) వ్యవస్థా సంబంధమైన నమూనా
   (C) నిర్మాణాత్మక సంఘర్షణ
   (D) ఆజ్ఞా ఏకత్వం

11. "ప్రేరణా సిద్ధాంతం, ప్రవర్తనా సిద్ధాంతానికి ప్రతిరూపం కాదు. ప్రేరణాకారులు కేవలం ప్రవర్తనా విధానాన్ని నిర్ణయించే వర్గం మాత్రమే. ఎప్పుడైతే ప్రవర్తన దాదాపుగా ప్రేరేపించబడుతుందో, అది దాదాపు జీవపరంగా, సాంస్కృతికంగా మరియు సందర్భానుసారంగా నిర్ణయించబడినట్లే".

   పై విషయాన్ని వ్యాఖ్యానించిన రచయితను గుర్తించండి
   (A) లిక్కర్టు ఆర్.
   (B) క్రిస్ ఆర్గీస్
   (C) అబ్రహం మాస్లో
   (D) కౌటిల్య

StudentBounty.com

**12.** Match the following list :

| List I | List II |
|---|---|
| A. Paul Appleby | 1. Administrative State : A Study of the Political Theory of American Public Administration |
| B. Herbert Simon | 2. Science of Public Administration : Three Problems |
| C. Robert Dahl | 3. Big Democracy |
| D. Dwigeil Waldo | 4. Administrative Behaviour |

| | A | B | C | D |
|---|---|---|---|---|
| (A) | 3 | 4 | 2 | 1 |
| (B) | 1 | 3 | 2 | 4 |
| (C) | 4 | 1 | 3 | 2 |
| (D) | 2 | 4 | 1 | 3 |

**13.** "That they (the village) have survived through all vicissitudes may be a fact. But mere survival has no value. The question is on what plane they have survived. Surely on a low, selfish level. I hold that these village republics have been the ruination of India. I am therefore, surprised that those who condemn provincialism and communalism should come forward as champions of the village. What is the village, but a Stink of localism, a den of ignorance, narrow mindedness and communalism ? I am glad that Draft Constitution has discarded the village and adopted the individual as its units".

Who amongst the following made this statement during the debates of the Constituent Assembly ?

(A) Dr. Radhakrishnan
(B) Dr. B. R. Ambedkar
(C) Balwantrai Mehta
(D) Mahatma Gandhi

**12.** ఈ క్రింది జాబితాను జతచేయండి

| జాబితా – I (రచయితలు) | జాబితా – II (గ్రంథాలు) |
|---|---|
| A. పాల్ అప్పుల్ బీ | 1. అడ్మినిస్ట్రేటివ్ స్టేట్: ఏ స్టడీ ఆఫ్ ది పొలిటికల్ థియరీ ఆఫ్ అమెరికన్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ |
| B. హెర్బర్ట్ సైమన్ | 2. సైన్స్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ : త్రీ ప్రాబ్లమ్స్ |
| C. రాబర్ట్ ధాల్ | 3. బిగ్ డెమోక్రసి |
| D. డ్వైల్ వాల్డో | 4. అడ్మినిస్ట్రేటివ్ బిహేవియర్ |

| | A | B | C | D |
|---|---|---|---|---|
| (A) | 3 | 4 | 2 | 1 |
| (B) | 1 | 3 | 2 | 4 |
| (C) | 4 | 1 | 3 | 2 |
| (D) | 2 | 4 | 1 | 3 |

**13.** "అది (గ్రామం) అనేక ఒడిదుడుకులతో కొనసాగబడినది. అనేది వాస్తవం. కాని కేవలం కొనసాగడంలో దానికి విలువలేదు. ఎంత సమతులంగా కొనసాగబడినది అనేది ప్రశ్న. ఖచ్చితంగా అవి తక్కువ మరియు స్వార్థపూరిత స్థాయిలో కొనసాగాయి. భారత దేశం క్షీణించబడడానికి గ్రామ స్వరాజ్యాలు దోహదపడినాయి. కాబట్టి ఎవరైతే ప్రాంతీయ వాదాన్ని మరియు సాంప్రదాయ వాదాన్ని ఖండించేవారు గ్రామానికి నాయకత్వం వహించడానికి ముందుకు రావాలి. గ్రామమంటే, స్థానిక అంశాలకే ఎక్కువగా పరిమితం కావడం, అవకత్వానికి నిలయాలుగా ఉండడం, సంకుచిత భావాలను కలిగి ఉండడం మరియు సాంప్రదాయ తత్వాన్ని కలిగి ఉండడమే ? నా సంతోషం ఏమిటంటే రాజ్యాంగ ముసాయిదా రచన కమిటీ గ్రామాన్ని లెక్కలోకి తీసుకోకుండా, వ్యక్తిని ప్రధాన యూనిట్‌గా పరిగణనలోకి తీసుకుంది''

రాజ్యాంగ పరిషత్‌లో జరిగిన చర్చలలో ఈ వ్యాఖ్యానాన్ని క్రింది వారిలో ఎవరు అన్నారు ?

(A) డాక్టర్ రాధాక్రిష్ణన్
(B) డాక్టర్ బి. ఆర్. అంబేడ్కర్
(C) బల్వంతరాయ్ మెహతా
(D) మహాత్మాగాంధీ

StudentBounty.com

**14. A :** The entire administrative machinery comes under the potential control of the legislature.

**R :** This is because every action may provoke a question, every question an adjournment debate and every adjournment debate a full-dress debate.

(A) A and R true and R is the correct explanation of A

(B) Both A and R true but R is not the correct explanation of A

(C) A is true, R is false

(D) A is false, R is true

**15.** Which of the following characteristic explain Communication Network ?

1. The amount of organization space covered by types of organization
2. Direction of information flow
3. Reaction to transmission of information which can provide feedback to the transmitter
4. Proper coding of information

(A) 1, 2 (B) 1, 3

(C) 4 (D) 3

**16. A :** The participatory decision-making model associated with the New Public Administration is not related to the traditional concept of representative bureaucracy.

**R :** Co-operative approach to solving problems can be associated with security, openness, private expectation, positive orientation towards others and ability of reach compromise decision.

(A) A and R true and R follows A

(B) A and R true, but R doesn't follow A

(C) A true, R false

(D) A false, R true

**14. ఎ :** పరిపాలన వ్యవస్థ మొత్తం శాసన నిర్మాణ శా[illegible] ఆధిపత్య నియంత్రణ క్రిందికి వస్తుంది

**బి :** ఈ పరిస్థితి ఎందుకు వస్తుంది అంటే ప్రతిచర్య ఒక ప్రశ్నను లేవనెత్తుతుంది. ప్రతి ప్రశ్న వ్యత్యాసాలను సరిచేసి మొత్తాన్ని సర్దుబాటు చేస్తుంది మరియు ప్రతీ సర్దుబాటు చర్చ ఒక పూర్తి స్థాయి చర్చకు దోహదపడుతుంది

(A) ఎ మరియు ఆర్ రెండూ సరియైనవి మరియు ఆర్ ఎ కు సరియైన వివరణ

(B) ఎ మరియు ఆర్ రెండూ సరియైనవి. కాని ఆర్ ఎ కు సరియైన వివరణ కాదు

(C) ఎ సరియైనది కాని ఆర్ తప్పు

(D) ఎ తప్పు కాని ఆర్ సరియైనది

**15.** ఈ క్రింది దానిలో ఏది సమాచారా అనుసంధాన వ్యవస్థ లక్షణాలను తెలుపుతుంది

1. వివిధ వ్యవస్థలలో ఒక్కొక్క వ్యవస్థ సమాచారాన్ని ఎంతమేరకు అనుసంధానించబడింది
2. సమాచారం ప్రవహించు దిశలు
3. సమాచారాన్ని పంపించినందుకు ఫలితంగా ఆ వ్యవస్థకు వచ్చిన ప్రతిచర్య
4. సమాచారాన్ని క్రమ పద్ధతిలో క్రోడీకరణ

(A) 1, 2 (B) 1, 3

(C) 4 (D) 3

**16. ఎ :** ప్రజాభాగస్వామ్య నిర్ణయీకరణ నమూనా నూతన ప్రభుత్వ పాలనకు సంబంధించినదే కాని సాంప్రదాయ ప్రాతినిధ్య ఉద్యోగిస్వామ్య భావనకు సంబంధించినది కాదు

**ఆర్ :** సమస్యను పరిష్కరించడంలో సహకార దృక్పథం అనేది రక్షణ, దాపరికం లేనితనం, వ్యక్తిగత ఆశయాలు, ఇతరుల పట్ల అనుకూల స్వభావం మరియు నిర్ణయాలలో రాజీపడేటట్లు తీసుకవచ్చే తగిన సామర్థ్యం వంటి అంశాలకు సంబంధించినది

(A) ఎ మరియు ఆర్ రెండూ సరియైనవి మరియు ఆర్ ఎ కు సరియైన వివరణ

(B) ఎ మరియు ఆర్ రెండూ సరియైనవి. కాని ఆర్ ఎ కు సరియైన వివరణ కాదు

(C) ఎ సరియైనది. కాని ఆర్ తప్పు

(D) ఎ తప్పు కాని ఆర్ సరియైనది

StudentBounty.com

17. The main justification for the institution of local government is
   (A) Its administrative convenience
   (B) An outcome of decentralization
   (C) As a base for democracy
   (D) Its historic existence

18. Modern local government differs from ancient local government in its
   1. Representative character
   2. Elective nature
   3. Legal position
   4. Popular demand for creation
   (A) 1
   (B) 1, 2
   (C) 1, 2, 3
   (D) 1, 2, 3, 4

19. The central idea of subsidiarity is that, citizens
   1. get subsidy
   2. as customers
   3. as stake holder
   4. as sovereign
   (A) 1, 3
   (B) 2, 4
   (C) 1, 4
   (D) 3, 4

20. Organization is
   (A) Group of People
   (B) Interpersonal Relations
   (C) Informal interaction
   (D) Structure of authoritative and habitual planned interaction in an administrative system

17. స్థానిక ప్రభుత్వ సంస్థల ఏర్పాటుకు సరియైన కారణం
   (A) పాలనాపరంగా సౌలభ్యం కలిగినది
   (B) వికేంద్రీకరణ ఫలితంగా వచ్చినటువంటిది
   (C) ప్రజాస్వామ్యాన్ని పునాధిగా కలిగినది
   (D) చారిత్రికంగా అస్థిత్వం కలిగినది

18. ఆధునిక స్థానిక ప్రభుత్వాలు, ప్రాచీన స్థానిక ప్రభుత్వాల నుంచి ఏ అంశాలలో విభేదిస్తున్నాయి
   1. ప్రాతినిధ్య లక్షణాలు
   2. ఎన్నుకోబడే స్వభావం
   3. చట్టబద్ధ హోదా
   4. వీటి ఏర్పాటు ప్రజలు హక్కుగా భావించడం
   (A) 1
   (B) 1, 2
   (C) 1, 2, 3
   (D) 1, 2, 3, 4

19. భాగస్వామ్య సార్వభౌమాధికార ప్రధాన ప్రతిపాధన ప్రకారం పౌరుడు
   1. అతడు సహాయం పొందుతాడు
   2. అతడు వినియోగదారుడు
   3. అతడు స్టేక్–హోల్డర్
   4. అతడు సార్వభౌమాధికారి
   (A) 1, 3
   (B) 2, 4
   (C) 1, 4
   (D) 3, 4

20. వ్యవస్థ అంటే
   (A) ప్రజల సమూహం
   (B) అంతరవ్యక్తి సంబంధాలు
   (C) లాంఛనప్రాయం కాని పద్ధతిలో ఒకరితో ఒకరు తమ అభిప్రాయాలను పంచుకోవడం
   (D) పాలనా వ్యవస్థలో అధికార పూర్వకమైన నిర్మితిలో మరియు ప్రణాళికాబద్ధంగా ఒకరితో ఒకరు తమ అభిప్రాయాలను పంచుకోవడం

StudentBounty.com

**21.** Match List **I** with List **II**

| **List I** | **List II** |
|---|---|
| A. Commission on Centre-State Relations | 1. Vijay Kelkur |
| B. Committee on Civil Service Reforms | 2. R.S. Sarkaria |
| C. 13th Finance Commission | 3. M.N. Venkatachaliah |
| | 4. P. C. Hota |

| | A | B | C |
|---|---|---|---|
| (A) | 2 | 1 | 3 |
| (B) | 2 | 4 | 1 |
| (C) | 3 | 4 | 1 |
| (D) | 3 | 1 | 4 |

**22.** Public Policy is one sphere of social action affecting other sphere of social action is called

(A) Externalities (B) Black box

(C) Out-come (D) Incrementalism

**23.** Which President of United States of America introduced the system of Performance Budgeting ?

(A) Truman

(B) John F. Kennedy

(C) Jimmy Carter

(D) Bill Clinton

**24.** "It is a formal process of policy review for eliminating the undesired, outdated, redundant and irrelevant programmes". This principle is followed by which budgeting system ?

(A) Sunset Legislation

(B) Programme Budgeting

(C) Zero-based Budgeting

(D) Performance Budgeting

**21.** మొదటి పట్టికను రెండవ పట్టికతో జతపరచండి

| **పట్టిక – I** | **పట్టిక – II** |
|---|---|
| A. కేంద్ర–రాష్ట్రసంబంధాల కమీషన్ | 1. విజయ్ కేల్కర్ |
| B. సివిల్ సర్వీసుల సంస్కరణల కమిటీ | 2. ఆర్.యస్. సర్కారియా |
| C. పదమూడవ ఆర్థిక సంఘం | 3. యం.యస్. వెంకటచలయ్య |
| | 4. పి. సి. హోటా |

| | A | B | C |
|---|---|---|---|
| (A) | 2 | 1 | 3 |
| (B) | 2 | 4 | 1 |
| (C) | 3 | 4 | 1 |
| (D) | 3 | 1 | 4 |

**22.** ప్రభుత్వ విధానం సామాజిక చర్యల పరిధిలో ఒక భాగం. ఆ విధానం ఇతర సామాజిక పరిధిని ప్రభావితం చేయబడడమనేది

(A) బాహ్య ప్రాపంచిక విషయాల పై విశ్వాసం

(B) బ్లాక్ బాక్స్

(C) కనిపించే ఫలితం

(D) అంచెలంచెల పద్ధతి

**23.** క్రింది వారిలో అమెరికాలో నిర్వర్తనాధార బడ్జెట్ విధానాన్ని ప్రవేశపెట్టిన అధ్యక్షుడు ఎవరు ?

(A) ట్రూమన్

(B) జాన్. ఎఫ్. కెన్నడి

(C) జిమ్మి కార్టర్

(D) బిల్ క్లింటన్

**24.** ప్రభుత్వ విధాన ప్రక్రియ సమీక్ష నిర్వహించడంలో ముఖ్య ఉద్దేశ్యం ఏమిటంటే అభిలషనీయం కాని, కాలం తీరిని, పనికిరాని మరియు అసంబద్ధమైన కార్యక్రమాలను తొలగించడం. ఈ క్రింద పేర్కొన్న ఏ బడ్జెట్ విధానంలో దీనిని పాటిస్తారు ?

(A) సన్‌సెట్ లెజిస్లేషన్

(B) కార్యక్రమ బడ్జెట్

(C) శూన్యాధార బడ్జెట్

(D) నిర్వర్తనాధార బడ్జెట్

StudentBounty.com

25. When was the Central Social Welfare Board was set up ?
(A) August, 1953
(B) January, 1953
(C) August, 1954
(D) October, 1953

26. Who of the following administrative thinker was the main advocate of juridical approach ?
(A) Frank Goodnow
(B) L.D. White
(C) W.F. Willoughby
(D) Luther Gullick

27. Two factor theory was propounded by
(A) Maslow A.
(B) Fredrick Herzberg
(C) R. Likert
(D) Douglas McGregor

28. Which of the following provisions are correct about Indian Councils Act of 1861 ?
1. It initiated the process of decentralization by restoring the legislative powers to the Bombay and Madras Presidencies.
2. It accorded the statutory recognition to the portfolio system.
3. It empowered the Governor-General to frame rules for more convenient transaction of business in the Council.
4. It established Supreme Court at Calcutta as the Highest Court.
(A) 1, 2, 3
(B) 1, 2, 3, 4
(C) 2, 3, 4
(D) 3 and 4

25. కేంద్ర సాంఘీక సంక్షేమ బోర్డును ఎప్పుడు ఏర్పాటు చేసారు ?
(A) ఆగస్టు, 1953
(B) జనవరి, 1953
(C) ఆగస్టు, 1954
(D) అక్టోబర్, 1953

26. క్రింది వారిలో ఏ పాలనా తత్త్వవేత్త న్యాయబద్ధమైన దృక్పథాన్ని ప్రతిపాదించారు ?
(A) ఫ్రాంక్ గుడ్నో
(B) యల్. డి. వైట్
(C) ఎఫ్. డబ్ల్యు. విల్లోభి
(D) లూథర్ గల్లిక్

27. ద్వికారక సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన సిద్ధాంతకర్త
(A) మాస్లో ఎ
(B) ఫ్రెడరిక్ హెర్జ్‌బర్గ్
(C) ఆర్. లిక్కర్టు
(D) డగ్లస్ మెక్‌గ్రెగర్

28. కింది వాటిలో భారత కౌన్సిల్స్ చట్టం,1861 సంబంధించినంత వరకు అందులో పేర్కొన్న అంశాలలో ఏవి సరియైనవి ?
1. బాంబే, మద్రాస్ ప్రెసిడెన్సీల శాసనాధికారాలను పూర్వ స్థితికి పునరుద్ధరించి, అధికార వికేంద్రీకరణ ప్రక్రియను వేగవంతంచేయడం
2. మంత్రిత్వ శాఖల విధానానికి చట్టబద్ధమైన గుర్తింపును ఇవ్వడం
3. కౌన్సిల్ కార్యక్రమాలను అతి సులభంగా నిర్వహించడానికి గాను నియమ నిబంధలను నిర్ణయించడానికి గవర్నర్ జనరల్‌కు అధికారాన్ని కల్పించడం
4. కలకత్తాలో సుప్రీంకోర్టును అత్యున్నత న్యాయస్థానంగా ఏర్పాటు చేయబడింది
(A) 1, 2, 3
(B) 1, 2, 3, 4
(C) 2, 3, 4
(D) 3 మరియు 4

**29.** Match list **I** with List **II** and select the correct answer by using the codes given below the lists

| **List I** | **List II** |
|---|---|
| A. Dual Budget | 1. India |
| B. Single Budget | 2. Britain |
| C. Cash Budget | 3. U.S.A. |
| D. Revenue Budget | 4. France |

**Codes** :

| | A | B | C | D |
|---|---|---|---|---|
| (A) | 1 | 2 | 3 | 4 |
| (B) | 4 | 3 | 2 | 1 |
| (C) | 3 | 1 | 4 | 2 |
| (D) | 3 | 4 | 2 | 1 |

**30.** In Budget, "Guillotine" is applied to those demands that are

(A) discussed and approved

(B) discussed but not approved

(C) not discussed for want of time

(D) none of the above

**31.** Which of the following category of employees do not come under the purview of Central Administrative Tribunal ?

1. All India Services
2. Secretariat Staff of the Parliament
3. Secretariat Staff of the Supreme Court
4. Staff of Central Secretariat

(A) 1 and 4

(B) 2 and 3

(C) 1, 2, 4

(D) 2, 3, 4

**29.** మొదటి పట్టికను రెండవ పట్టికతో జతపరచడానికి క్రింద పేర్కొన్న గుర్తుల (Code) సహాయంతో సరియైన వాటిని గుర్తించండి

| **పట్టిక – I** | **పట్టిక – II** |
|---|---|
| A. రెండు రకాల బడ్జెట్ | 1. భారతదేశం |
| B. ఏక బడ్జెట్ | 2. బ్రిటన్ |
| C. నగదు బడ్జెట్ | 3. అమెరికా |
| D. రెవెన్యూ బడ్జెట్ | 4. ఫ్రాన్స్ |

**గుర్తులు :**
**(codes)**

| | A | B | C | D |
|---|---|---|---|---|
| (A) | 1 | 2 | 3 | 4 |
| (B) | 4 | 3 | 2 | 1 |
| (C) | 3 | 1 | 4 | 2 |
| (D) | 3 | 4 | 2 | 1 |

**30.** బడ్జెట్‌లో ఏ విధమైన చర్చ లేకుండా శాసనసభలలో మిగిలిన బిల్లులను ఒకే మొత్తంగా ఆమోదించే పద్ధతిని (Guillotine) కింద పేర్కొన్న ఏ అంశాలను ఉపయోగిస్తారు

(A) చర్చించి మరియు ఆమోదించిన

(B) చర్చించబడినది కాని ఆమోదించబడని

(C) సమయంలేక చర్చించబడని

(D) పైవేవీ కావు

**31.** క్రింద పేర్కొన్న ఉద్యోగుల వర్గీకరణలో కేంద్ర అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ పరిధిలోకి రాని ఉద్యోగివర్గం ఏది ?

1. అఖిల భారత సర్వీసులు
2. పార్లమెంటు యొక్క సచివాలయ ఉద్యోగులు
3. సుప్రీం కోర్టు యొక్క సచివాలయ ఉద్యోగులు
4. కేంద్ర సచివాలయ ఉద్యోగులు

(A) 1 మరియు 4

(B) 2 మరియు 3

(C) 1, 2, 4

(D) 2, 3, 4

StudentBounty.com

StudentBounty.com

**32.** Match the following :

| **List A** | **List B** |
|---|---|
| A. Science of Muddling Through | 1. C.I. Bernard |
| B. Mixed Scanning : A Third Approach to Decision Making | 2. Y. Dror |
| C. Functions of the Executive | 3. H. A. Simon |
| D. Models of Man | 4. Charles Lindbloom |
| | 5. Amiti Etzoini |

| | A | B | C | D |
|---|---|---|---|---|
| (A) | 1 | 2 | 3 | 4 |
| (B) | 4 | 5 | 1 | 3 |
| (C) | 2 | 1 | 4 | 3 |
| (D) | 4 | 3 | 2 | 1 |

**33.** The characteristics of Administration are best described as

(A) Span of control

(B) Organization and management

(C) Planning

(D) Finance

**34.** **A** : The development of administrative law in a Welfare State has made administrative tribunals a necessity.

**R** : Central Administrative Tribunal (CAT) was established to provide speedy and inexpensive justice to Central Government employees.

(A) Both A and R are true and R is the correct explanation of A

(B) Both A and R are true and R is not the correct explanation of A

(C) A is true but R is false

(D) A is false but R is true

**32.** కింది వాటిని జతపరచండి

| **పట్టిక – A** గ్రంథాలు | **పట్టిక – B** రచయితలు |
|---|---|
| A. సైన్స్ ఆఫ్ మిడ్లింగ్ త్రో | 1. సి. ఐ. బెర్నార్డ్ |
| B. మిక్సిడ్ స్కానింగ్ : ఎ థర్డ్ అప్రోచ్ టు డిసిషన్ మేకింగ్ | 2. వై. డ్రార్ |
| C. ఫంక్షన్స్ ఆఫ్ ది ఎగ్జిక్యూటీవ్ | 3. హెచ్.ఏ. సైమన్ |
| D. మాడల్స్ ఆఫ్ మ్యాన్ | 4. చార్లెస్ లిండ్‌బ్లూమ్ |
| | 5. అమితి ఎట్‌జోని |

| | A | B | C | D |
|---|---|---|---|---|
| (A) | 1 | 2 | 3 | 4 |
| (B) | 4 | 5 | 1 | 3 |
| (C) | 2 | 1 | 4 | 3 |
| (D) | 4 | 3 | 2 | 1 |

**33.** పాలన లక్షణాలు కింది వాటి ద్వారా సవివరంగా విశదీకరించబడతాయి

(A) నియంత్రణావధి

(B) వ్యవస్థ మరియు నిర్వహణ

(C) ప్రణాళిక

(D) ఆర్థిక

**34.** ఎ : సంక్షేమ రాజ్యంలో అడ్మినిస్ట్రేటీవ్ చట్టాలను రూపొందించడానికి పరిపాలనా ట్రిబ్యూనల్‌ల ఏర్పాటు ఒక ఆవశ్యకమైనది

ఆర్ : కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు త్వరిత గతంగా మరియు ఖర్చులేకుండా న్యాయాన్ని కల్పించడానికి కేంద్ర అడ్మినిస్ట్రేటీవ్ ట్రిబ్యూనల్‌ను ఏర్పాటు చేయడమైంది

(A) ఎ మరియు ఆర్ రెండూ సరియైనవి మరియు ఆర్ ఎ కు సరియైన వివరణ

(B) ఎ మరియు ఆర్ రెండూ సరియైనవి. కాని ఆర్ ఎ కు సరియైన వివరణ కాదు

(C) ఎ సరియైనది. కాని ఆర్ తప్పు

(D) ఎ తప్పు కాని ఆర్ సరియైనది

35. "Development Administration has not only survived the limitation of its founders, but it has successfully adapted to a much more realistic set of expectations about the process of development and the potentialities of the public sector". Identify the author who stated as above.

(A) George Fredrickson
(B) F. W. Riggs
(C) David Easton
(D) Milton Esman

36. Gerrymandering is associated with the following country

(A) U.S.A.
(B) China
(C) Japan
(D) Norway

37. By which Amendment to the Constitution were fundamental duties added ?

(A) 41st Amendment
(B) 42nd Amendment
(C) 43rd Amendment
(D) 44th Amendment

38. A cognitive approach to Motivation focus on

(A) Psychological aspect of human behaviour
(B) Impulsive aspect of human behaviour
(C) Influence of rational values on human behaviour
(D) Influence of environment on human behaviour

35. "ప్రగతిపాలన అడ్డంకులను అధిగమించి, ప్రగతి ప్రక్రియను మరియు ప్రభుత్వరంగ సంస్థల సామర్థ్యాన్ని పెంచడానికి కావల్సిన ఆచరణాత్మక గమ్యాలను రూపొందించుకుంది".
కింది రచయితలలో ఎవరు పై విషయాన్ని తెలిపారు

(A) జార్జ్ ఫ్రెడరిక్ సన్
(B) ఎఫ్. డబ్ల్యు. రిగ్స్
(C) డెవిడ్ ఈస్టన్
(D) మిల్టన్ ఈస్మన్

36. ''జెర్రి మాండరింగ్'' అనేది క్రింద పేర్కొన్న ఏ దేశంతో సంబంధం ఉంది ?

(A) అమెరికా
(B) చైనా
(C) జపాన్
(D) నార్వే

37. కింది ఏ సవరణ ద్వారా ప్రాథమిక విధులను రాజ్యాంగంలో పొందుపర్చబడింది ?

(A) 41 వ సవరణ
(B) 42 వ సవరణ
(C) 43 వ సవరణ
(D) 44 వ సవరణ

38. ప్రేరణ దృక్పథం ఏ అంశాలను పరిగణలోకి తీసుకుంటుంది ?

(A) మానవ ప్రవర్తనకు సంబంధించిన మానసిక అంశం
(B) మానవ ప్రవర్తనకు సంబంధించి పనిచేయాలనే భావనను ఉత్తేజపరచడం
(C) మానవ ప్రవర్తనకు సంబంధించి హేతుబద్ధ విలువలను ప్రభావితం చేయడం
(D) మానవ ప్రవర్తన పై పర్యావరణ ప్రభావం

StudentBounty.com

39. "The debt is in the form of promises made by the treasury to pay to the holders of these promises a principle sum and in most cases interest on that principle". This statement is made by

(A) Philip E. Taylor
(B) J. K. Mehta
(C) R. Musgrave and P. Musgrave
(D) Appleby

40. Public choice is concerned with 'pareto optimality' a concept originally developed by economist

(A) Vilfredo Pareto
(B) Adam Smith
(C) William Pareto
(D) Karl Popper

41. A remedy or proceeding whereby a superior court inquire into the legality of the claim, which a party asserts to office, called

(A) Habeus corpus
(B) Quo-Warranto
(C) Mandamus
(D) Certiorari

42. The 73rd Constitutional Amendment added a new Schedule to the Indian Constitution. Identify the Schedule

(A) 12th
(B) 11th
(C) 10th
(D) 14th

39. " ఋణం అంటే ఖాతాదారులకు కోశాగారం హామీల రూపం చెల్లించవలసినది. ఈ హామీలలో సాధారణంగా అసలు మొత్తం, చాలా సందర్భాలలో ఆ మొత్తం మీద వడ్డీ ఉంటాయి". ఈ వ్యాఖ్యానాన్ని ఎవరు చేసారు

(A) ఫిలిప్ ఈ. టేలర్
(B) జె. కె. మెహతా
(C) ఆర్. మస్‌గ్రేవ్ మరియు పి. మస్‌గ్రేవ్
(D) అప్పుల్‌బీ

40. 'పెరెటో అభిలషణీయ స్థితి' అనే భావన ప్రజాభీష్ట సిద్ధాంతానికి సంబంధించినది. ఈ భావనను ప్రతిపాదించిన మూల ఆర్థిక శాస్త్రవేత్త

(A) విల్‌ఫ్రెడో పెరెటో
(B) ఆడమ్ స్మిత్
(C) విలియం పెరెటో
(D) కార్ల్ పొప్పర్

41. వ్యక్తి ఒక వ్యవస్థ నిర్వహించే అధికారాలను తగిన చట్టబద్ధతను ప్రశ్నించినపుడు, దాని పై ఉన్నత న్యాయ స్థానం విచారించి, తగిన న్యాయ పరిహారం కల్పించడాన్ని

(A) హేబియస్ కార్పస్
(B) కో. వారెంటో
(C) మాండమస్
(D) సెర్షియొరరి

42. భారత రాజ్యాంగానికి 73 వ రాజ్యాంగ సవరణ ద్వారా నూతనంగా చేర్చిన షెడ్యూలును గుర్తించండి

(A) 12 వ
(B) 11 వ
(C) 10 వ
(D) 14 వ

43. Who among the followings was not the member of Drafting Committee of the Indian Constitution ?
(A) Dr. Rajendra Prasad
(B) Dr. Bhimrao Ambedkar
(C) Shri K.M. Munshi
(D) Shri Gopalswamy Ayyangar

44. The office of the Vice-President of U.S.A. has been described as 'His superfluous Highness". Who amongst the below mentioned described this ?
(A) Abraham Lincoln
(B) John Adams
(C) Benjamin Franklin
(D) Al Gore

45. "We have the British Constitution, but nobody knows what it is, it is not written down anywhere, and you can no more amend it, then you can amend the East wind. But in the U.S.A. you have a real tangible, readable document. I can nail you down to every one of its sentences."

Who made the above statement ?
(A) Balzac
(B) George Bernard Shaw
(C) Shakespeare
(D) De Tocquevile

46. Which of the following papers have not been written by F.W. Taylor ?
(A) Art of Cutting Metals
(B) Piece-Rate System
(C) Principles of Scientific Management
(D) Public Administration : Art or Science

43. కింది వారిలో రాజ్యాంగ రచనా ముసాయిదా కమిటీ సభ్యుడు కాని వారు ఎవరు ?
(A) డాక్టర్ రాజేంద్ర ప్రసాద్
(B) డాక్టర్ భీంరావ్ అంబేద్కర్
(C) కె. యం. మున్షీ
(D) శ్రీ గోపాలస్వామి అయ్యంగార్

44. అమెరికా ఉపాధ్యక్షకార్యాలయం "మితిమీరిన గౌరవాన్ని ఆపాదించబడినదిగా" వర్ణించబడింది. ఈ క్రింది వారిలో ఎవరు దానిని పేర్కొన్నారు ?
(A) అబ్రహం లింకన్
(B) జాన్ ఆడమ్స్
(C) బెంజిమన్ ఫ్రాంక్‌లిన్
(D) ఎయల్ గోరె

45. "మనకు బ్రిటీష్ రాజ్యాంగం కలదు. కాని అది ఏమిటో ఎవరికీ తెలియదు, ఇది ఎక్కడా వ్రాయబడి లేదు మరియు దానిని సవరించలేము కూడా. కాని 'ఈస్ట్‌విండ్' మీరు సవరించవచ్చు. కాని అమెరికాలో మీకు వాస్తమైన దృఢమైన మరియు చదువతగిన లిఖిత పూర్వకమైన పత్రంగా ఉంది. దీనిలో తెలిపిన ప్రతి వ్యాఖ్యాన్ని తప్పని నేను నిరూపించగలను".
దీనిని ఎవరు వ్యాఖ్యానించారు ?
(A) బాల్‌జాక్
(B) జార్జ్ బెర్నాడ్ షా
(C) షేక్స్‌పియర్
(D) డి టాక్వెల్

46. కింది వాటిలో యఫ్. డబ్ల్యు. టేలర్ వ్రాయనటువంటి వ్యాసాలు ఏవి ?
(A) లోహాలను నరుకుట/కోయుట
(B) గుత్తా రేటు పద్ధతి
(C) శాస్త్రీయ నిర్వహణ సూత్రాలు
(D) ప్రభుత్వ పాలన : కళ లేదా శాస్త్రం

StudentBounty.com

StudentBounty.com

**47.** Arrange the following stages in the evolution of Public Administration in their ascending order of their development

1. Classical Principles Approach
2. New Public Management
3. Public Policy Approach
4. New Public Administration

(A) 1, 3, 4, 2
(B) 1, 4, 3, 2
(C) 1, 3, 2, 4
(D) 1, 4, 2, 3

**48.** According to Yehezkel Dror, "Meta Policy" refers to

(A) Study of futures
(B) Master Policy
(C) Study of Political feasibility
(D) Policy on "Policy making system"

**49.** Identify the chronological sequence in which the following institutions were established ?

1. Life Insurance Corporation of India
2. Committee on Public Undertakings
3. Damodar Valley Corporation
4. Nationalization of Banks

(A) 3, 1, 2, 4 (B) 3, 2, 4, 1
(C) 1, 2, 3, 4 (D) 1, 3, 4, 2

**50.** The theoretical framework of research examines the interrelationships among

(A) Variables
(B) Hypothesis
(C) Concepts
(D) Theories

**47.** కింది పేర్కొన్న దశలలో ప్రభుత్వ పాలనా శాస్త్ర ఆవిర్భా పరిణామ క్రమాభివృద్ధిని వాటి వరుసక్రమంగా (పై నుండి క్రిందికి) తెల్పండి

1. సాంప్రదాయ నియమాల దృక్పథం
2. నూతన ప్రభుత్వ నిర్వహణ
3. ప్రభుత్వ విధాన దృక్పథం
4. నూతన ప్రభుత్వపాలన

(A) 1, 3, 4, 2
(B) 1, 4, 3, 2
(C) 1, 3, 2, 4
(D) 1, 4, 2, 3

**48.** ఎజికల్ డ్రార్ ప్రకారం 'మెటాపాలసి' ఏమి సూచిస్తుంది ?

(A) భవిష్యత్ అధ్యయనం
(B) విధాన నాయకత్వం
(C) రాజకీయ ఆచరణ అధ్యయనం
(D) "విధాన తయారీ వ్యవస్థ" పై విధానం

**49.** క్రింద పేర్కొన్న వ్యవస్థల ఏర్పాటునం వాటి కాలక్రమానుసారమైన వరుసక్రమంలో గుర్తించండి

1. భారతీయ జీవిత భీమా కార్పోరేషన్
2. ప్రభుత్వరంగ సంస్థల కమిటీ
3. దామోదర వ్యాలీ కార్పోరేషన్
4. బ్యాంకుల జాతీయికరణ

(A) 3, 1, 2, 4 (B) 3, 2, 4, 1
(C) 1, 2, 3, 4 (D) 1, 3, 4, 2

**50.** పరిశోధనా సిద్ధాంత చట్టం కింది వాటి మధ్య అంతర్ సంబంధాలను పరిశీలిస్తుంది

(A) మారునట్టి అంశాలు/స్థిరంకాని అంశాలు
(B) పరికల్పనలు
(C) భావనలు
(D) సిద్ధాంతాలు

StudentBounty.com

**51.** The basis of Scientific Social Research is

(A) To test and prove hypothesis

(B) To disprove hypothesis

(C) To formulate research problem, test hypothesis in controlled situations and challenge them

(D) All the above

**52.** Identify the chronological sequence in the appointments of the following Committees.

1. Asoka Mehta Committee on Panchayati Raj Institutions
2. Paul Appleby's Committee on Public Administration
3. Balwantray Mehta Committee on Panchayat Raj Institutions
4. Departmentally related Standing Committees to consider the demand for grants

(A) 2, 1, 3, 4

(B) 2, 3, 1, 4

(C) 3, 2, 1, 4

(D) 3, 1, 2, 4

**53.** Which one of the following is true of "Right to Strike" by civil servants in India ?

(A) Prohibited by Law

(B) Strike constitutes breach of discipline

(C) Right to strike is mentioned in Conduct Rules

(D) All the above

**54.** Central Administrative Tribunal was established in the year

(A) 1984

(B) 1985

(C) 1986

(D) 1987

**51.** శాస్త్రీయ సామాజికశాస్త్ర పరిశోధనకు ప్రాతిపధిక

(A) పరికల్పనలను పరీక్షించి మరియు సత్యమని నిరూపించడం

(B) పరికల్పనలను అసత్యమని నిరూపించడం

(C) పరిశోధనా సమస్యను స్పష్టంగా చెప్పడం, నియంత్రిత పరిస్థితులలో పరికల్పనలను పరీక్షించడం మరియు వాటిని సవాలు చేయడం

(D) పైవి అన్నీ

**52.** కింద పేర్కొన కమిటీల ఏర్పాటును వాటి కాలక్రమానుసారమైన వరుసక్రమంలో గుర్తించండి

1. పంచాయతీరాజ్ సంస్థ పై అశోక్ మెహతా కమిటీ
2. ప్రభుత్వ పాలన పై పాల్ అప్లబీ కమిటీ
3. పంచాయతీ రాజ్ సంస్థ పై బల్వంతరాయ్ మెహతా కమిటీ
4. శాఖల డిమాండ్ల గ్రాంట్లను పరిశీలించడానికి సంబంధించిన స్థాయీ సంఘం

(A) 2, 1, 3, 4

(B) 2, 3, 1, 4

(C) 3, 2, 1, 4

(D) 3, 1, 2, 4

**53.** భారత సివిల్ సర్వెంట్ల 'సమ్మెహక్కుకు' సంబంధించి కింది వాటిలో ఏది సరియైనది ?

(A) చట్టం ద్వారా నిరోధించబడడం

(B) సమ్మె క్రమశిక్షణా ఉల్లంఘనకు సంబంధించినది

(C) సమ్మె హక్కు ప్రవర్తనా నియమావళిలో పేర్కొవడం జరిగింది

(D) పైవి అన్నీ

**54.** కేంద్ర పరిపాలనా ట్రిబ్యూనల్‌ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేయబడింది

(A) 1984

(B) 1985

(C) 1986

(D) 1987

StudentBounty.com

**55.** **A** : Rule of Law vindicates the supremacy of Law.

**R** : Discretionary power leads to arbitrariness.

(A) Both A and R are true and R is the correct explanation of A

(B) Both A and R are true but R is not the correct explanation of A

(C) A is true, but R is false

(D) A is false, but R is true

**56.** In India Fundamental Rights that can be enforced in a Court of Law is called

(A) Human Rights

(B) Basic Rights

(C) Justiciable Rights

(D) Civil Rights

**57.** Match List **I** with List **II**

| **List I** | **List II** |
|---|---|
| A. Herbert Simon | 1. Mega and Meta Policy |
| B. Yehezekel Dror | 2. Incremental Policy |
| C. Charles Lindbloom | 3. Bounded Rationality |
| | 4. Mixed Scanning |

| | A | B | C |
|---|---|---|---|
| (A) | 3 | 1 | 2 |
| (B) | 3 | 2 | 4 |
| (C) | 2 | 1 | 3 |
| (D) | 3 | 4 | 2 |

**58.** Who among the following wrote on "Politics of Budgetary Process" ?

(A) J. Birkhead

(B) A. Premchand

(C) Aaron Wildavsky

(D) B.N. Gupta

**55.** ఎ : సమన్యాయ పాలన చట్టం యొక్క ఔన్నత్యాన్ని నిరూపిస్తుంది

ఆర్ : విచక్షణాధికారాలు నిరంకుశత్వానికి దారి తీస్తాయి

(A) ఎ మరియు ఆర్ రెండూ సరియైనవి మరియు ఆర్ ఎ కు సరియైన వివరణ

(B) ఎ మరియు ఆర్ రెండూ సరియైనవి. కాని ఆర్ ఎ కు సరియైన వివరణ కాదు

(C) ఎ సరియైనది కాని ఆర్ తప్పు

(D) ఎ తప్పు కాని ఆర్ సరియైనది

**56.** భారతదేశంలో ప్రాథమిక హక్కులను న్యాయ స్థానాల ద్వారా నెరవేర్చుకోవడాన్ని ఇలా అంటారు

(A) మానవ హక్కులు

(B) మౌళిక హక్కులు

(C) న్యాయబద్ధమైన హక్కులు

(D) పౌర హక్కులు

**57.** మొదటి పట్టికను రెండవ పట్టికతో జతపరచండి

| **పట్టిక – I** | **పట్టిక – II** |
|---|---|
| A. హెర్బర్ట్ సైమన్ | 1. మెగా మరియు మెటా విధానం |
| B. ఎజికల్ డ్రార్ | 2. అంచెలంచెల విధానం |
| C. చార్లెస్ లిండ్ బ్లూమ్ | 3. పరిమిత హేతుబద్ధత |
| | 4. మిశ్రమ పరిశీలన |

| | A | B | C |
|---|---|---|---|
| (A) | 3 | 1 | 2 |
| (B) | 3 | 2 | 4 |
| (C) | 2 | 1 | 3 |
| (D) | 3 | 4 | 2 |

**58.** కింది వారిలో 'పాలిటిక్స్ ఆఫ్ బడ్జెటరీ ప్రాసెస్' గ్రంథాన్ని ఎవరు రచించారు ?

(A) జె. బ్రిక్‌హెడ్

(B) ఎ. ప్రేమ్‌చంద్

(C) ఆరన్ విల్‌డావ్‌స్కీ

(D) బి. యన్. గుప్తా

StudentBounty.com

**59.** Under which Article of the Constitution is the consolidated Fund of India mentioned ?

(A) Art. 265
(B) Art. 266
(C) Art. 268
(D) Art. 270

**60.** "Summated Rating Scales" were developed by

(A) Thurstone
(B) R. Likert
(C) Guttman
(D) P. Young

**61.** The Responsibility of preparing the Union Budget lies with the Division in the Department of

(A) Expenditure
(B) Revenue
(C) Economic Affairs
(D) None of the above

**62.** "A research design is the arrangement of conditions for collection and analysis of data in a manner that aims to combine relevance to research purpose with economy in procedure". This statement is made by

(A) Claire Selltiz and others
(B) P. V. Young
(C) Wilkinson and Bhandarkar
(D) B. N. Ghosh

**59.** రాజ్యాంగంలోని ఏ ప్రకరణ భారత సంఘటిత నిధిని గూర్చి తెలుపుతుంది

(A) ప్రకరణ 265
(B) ప్రకరణ 266
(C) ప్రకరణ 268
(D) ప్రకరణ 270

**60.** 'సమ్మేటెడ్ రేటింగ్ స్కేల్' ను అభివృద్ధి పరిచినవారు

(A) థర్‌స్టోన్
(B) ఆర్. లిక్కర్టు
(C) ఘట్‌మాన్
(D) పి. యంగ్

**61.** కేంద్ర బడ్జెట్‌ను తయారు చేసే బాధ్యత కింద పేర్కొన్న ఏ శాఖ విభాగానికి సంబంధించినది ?

(A) ఖర్చు
(B) రెవెన్యూ
(C) ఆర్థిక వ్యవహారాలు
(D) పైవి ఏమి కావు

**62.** "పరిశోధనా నమూనా దత్తాంశ సేకరణ మరియు దత్తాంశ విశ్లేషణకు సంబంధించినదే కాకుండా, పరిశోధనా లక్ష్యాన్ని మితమైన ఆర్థిక నిర్వహణ చర్యల ద్వారా సాధించడానికి ఉద్దేశించబడినది". ఈ వ్యాఖ్యానాన్ని చేసిన వారెవరు ?

(A) క్లేర్ ఘల్జ్ మరియు ఇతరులు
(B) పి. వి. యంగ్
(C) విల్‌కిన్‌సన్ మరియు భండార్కర్
(D) బి. యన్. ఘోష్

63. Choose the correct formula for calculation of mode

(A) $M = i + \frac{i}{f}(m - c)$

(B) $q = i + \frac{i}{f}(q_{-1} - c)$

(C) $Z = \frac{i + f_1 - f_0}{2f_i - f_0 - f_2} \times i$

(D) $M = i + \frac{i}{f_1 + f_2}(q_{-1} - c)$

64. According to which theory, leadership has multi-dimensional characteristics ?

(A) Behavioural Theory
(B) Situational Theory
(C) Human Relations Theory
(D) Systems Theory

65. "As long as the study of Public Administration was not comparative, claims for a science of Public Administration would sound hollow". This statement is made by

(A) Robert Dahl (B) F.W. Taylor
(C) M. P. Follet (D) L.D. White

66. The philosophy of principles of scientific management may be summarized as under

1. Science, not rule of thumb
2. Harmony, not discord
3. Co-operation, not individualism
4. Restricted output

(A) 1 and 2 (B) 2 and 3
(C) 1, 2, 3 (D) 1, 2, 3, 4

63. బహుళకాన్ని లెక్కించడంలో సరియైన సూత్రాన్ని ఎన్నుకోండి

(A) $M = i + \frac{i}{f}(m - c)$

(B) $q = i + \frac{i}{f}(q_{-1} - c)$

(C) $Z = \frac{i + f_1 - f_0}{2f_i - f_0 - f_2} \times i$

(D) $M = i + \frac{i}{f_1 + f_2}(q_{-1} - c)$

64. ఏ సిద్ధాంతం ప్రకారం, నాయకత్వం బహుముఖ లక్షణాలను కలిగి ఉంటుంది ?

(A) ప్రవర్తనా వాద సిద్ధాంతం
(B) సన్నివేశ సిద్ధాంతం
(C) మానవ సంబంధాల సిద్ధాంతం
(D) వ్యవస్థా సిద్ధాంతం

65. "ఎప్పటివరకైతే ప్రభుత్వపాలనా శాస్త్రం తులనాత్మకంగా అధ్యయనం చేయబడదో, అప్పటి వరకు ప్రభుత్వపాలనా శాస్త్రాన్ని ఒక శాస్త్రంగా పేర్కోవడం ఒక నిస్సారమైన/ నిరర్ధకమైనవాదన". ఇది ఎవరిచే వ్యాఖ్యానించబడింది

(A) రాబర్ట్ ధాల్
(B) యఫ్. డబ్ల్యు. టేలర్
(C) యం. పి. ఫాలేట్
(D) యల్. డి. వైట్

66. శాస్త్రీయ నిర్వహణ సూత్రాల తత్త్వాన్ని కింది విధంగా సంక్షిప్తీకరించవచ్చు

1. విజ్ఞానం, కొండ గుర్తులకు స్వస్తి చెప్పడం
2. ఐకమత్యం, బేధం లేనిది కాదు
3. సహకారం, వ్యక్తివాదం కానిది
4. పరిమితమైన ఉత్పత్తి పరిమాణం

(A) 1 మరియు 2 (B) 2 మరియు 3
(C) 1, 2, 3 (D) 1, 2, 3, 4

StudentBounty.com

67. The term of the President of France is
(A) 4 years
(B) 5 years
(C) 6 years
(D) 7 years

68. Who said " Power corrupts and absolute power corrupts absolutely" ?
(A) Lord Beveridge
(B) L. D. White
(C) Lord Acton
(D) Lord Curzon

69. Which of the following is not a function of Union Public Service Commission ?
(A) Recruitment
(B) Disciplinary Cases
(C) Promotion
(D) Classification of Services

70. "Selection from with in" refers to
(A) Selection through promotion
(B) Selection on merit
(C) Lateral entry
(D) All the above

71. The book Public Policy Making Re-examined is written by
(A) Harold Lasswell
(B) Yehezekel Dror
(C) Herbert A. Simon
(D) R. Golevnbiewski

67. ఫ్రాన్స్ అధ్యక్షుని పదవీ కాలం
(A) 4 సం॥లు
(B) 5 సం॥లు
(C) 6 సం॥లు
(D) 7 సం॥లు

68. ''అధికారం అవినీతికి మూలం, అపరిమితం అధికారం అపరిమిత అవినీతికి మూలం'' అని ఎవరు అన్నారు ?
(A) లార్డ్ బెవిరిడ్జ్
(B) యల్. డి. వైట్
(C) లార్డ్ ఆక్టన్
(D) లార్డ్ కర్జన్

69. కింది వాటిలో ఏది యూనియన్ పబ్లిక్ సర్వీసు కమీషన్ విధి కాదు ?
(A) భర్తీ
(B) క్రమశిక్షణకు సంబంధించిన విషయాలు
(C) పదోన్నతి
(D) సర్వీసుల వర్గీకరణ

70. అంతర్గత పద్ధతి ఎంపిక విధానం దేనికి సూచన ?
(A) పదోన్నతి ద్వారా ఎంపిక
(B) యోగ్యత ఆధారంగా ఎంపిక
(C) పార్శ్వయ ప్రవేశం
(D) పైవి అన్నీ

71. 'పబ్లిక్ పాలసీ మేకింగ్ రి ఎగ్జామిన్డ్' అను పుస్తకం ఎవరిచే వ్రాయబడినది ?
(A) హెరాల్డ్ లాస్‌వెల్
(B) ఎజికల్ డ్రార్
(C) హెర్బర్ట్ ఎ. సైమన్
(D) ఆర్. గొలెవిన్‌బివిస్కీ

StudentBounty.com

**72.** The State Finance Commission constituted as per 74th Constitutional Amendment relates to review principles and financial position of

(A) Tahsil and District

(B) Municipalities and Panchayat

(C) Gram-Sabha and Corporation

(D) District and State

Read the paragraph and answer the questions given below : (Q. No. **73** to **75**)

The rise of the Cabinet Secretariat in India since Independence is an indicator of the growing centralization of policy and decisional authority in the position of the Prime Minister. The Prime Minister's Office as well as the Cabinet Secretariat have together acted as overall supervisory agencies over the line organization of the Union Government. In the name of exercising co-ordination they have amassed influence that is disproportionate to their formal status. This trend, however, should not be viewed as antithetical to the general structure of a Parliamentary or Cabinet Government. With the advancement of technology, the expansion in the scope of government and the creation of a multitude of governmental and semi-governmental agencies, the role of the Chief Executive is bound to expand and get enhanced. In the context of this inevitable trend, care needs to be taken to ensure that the normal channels of authority, viz., ministers and secretaries of respective ministries and departments do not feel that their authority is being eroded by any super agency i.e. Cabinet Secretariat.

**72.** **74** వ రాజ్యాంగ సవరణ ద్వారా ఏర్పాటు చేయబడ్డ రాష్ట్ర ఆర్థిక సంఘం ఈ క్రింద పేర్కొన్న ఏ వ్యవస్థల నియమాల మరియు ఆర్థిక స్థితిగతులను సమీక్షించడానికి సంబంధించినది

(A) తహసిల్ మరియు జిల్లా

(B) మున్సిపాలిటీలు మరియు పంచాయతీలు

(C) గ్రామసభ మరియు కార్పోరేషన్

(D) జిల్లా మరియు రాష్ట్రం

ఈ వ్యాసమును చదివి, దిగువ నివ్వబడిన **73, 74** మరియు **75** ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి

స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో క్యాబినెట్ సచివాలయం ఎదుగుదల ప్రధానమంత్రి హోదాలో విధాన మరియు అధికార నిర్ణయాలలో అధికమవుతున్న కేంద్రీకృత ధోరణులకు సంకేతం. ప్రధానమంత్రి సచివాలయం మరియు క్యాబినేట్ సచివాలయం కలిసి కేంద్ర ప్రభుత్వ లైన్ శాఖల పై పర్యవేక్షణ ఏజన్సీలుగా వ్యవహరిస్తున్నాయి. సమన్వయాన్ని సాధించే ప్రయత్నంలో ఈ వ్యవస్థలో వాటి లాంఛనప్రాయమైన హోదాకన్నా మించి, అనూహ్యమైన అధికారాన్ని చలాయిస్తూన్నాయి. ఏమైనప్పటికీ, ఈ ధోరణి పార్లమెంటరీ లేదా క్యాబినేట్ ప్రభుత్వ నిర్మితికి వ్యతిరేకంగా పరిగణించకూడదు. విస్తృతమవుతున్న సాంకేతికత, ప్రభుత్వ పరిధి పెరుగుదల మరియు అనేక ప్రభుత్వ, అర్థ–ప్రభుత్వ ఏజన్సీల ఏర్పాట్ల ద్వారా ముఖ్య కార్య నిర్వాహకుని పాత్ర అనివార్యంగా పెరగడమే గాక మరింతగా విస్తృతం కావడం జరుగుతుంది. ఈ అనివార్య ధోరణి నేపథ్యంలో క్యాబినేట్ సచివాలయం వల్ల మంత్రులు, ఆయా మంత్రుల కార్యదర్శులు మరియు శాఖలు తమ అధికారాలు క్రమంగా క్షీణించి పోతున్నాయన్న భావనను తొలగించడానికి తగిన చర్యలను తీసుకోవాలి.

StudentBounty.com

**73.** The role of the Cabinet Secretariat is

(A) Co-ordination

(B) To influence other Ministries

(C) Centralization

(D) All the above

**74.** **A** : Importance of the Cabinet Secretariat is due to expansion in the scope of Government.

**R** : Advancement of Technology has resulted in creation of governmental agencies.

(A) Both A and R are true and R is the correct explanation of A

(B) Both A and R are true, but R is not the correct explanation of A

(C) A is true, but R is false

(D) A is false, but R is true

**75.** Which of the following is true of Cabinet Secretariat ?

1) Performs supervisory role over other Ministries

2) Aims to erode the authority of other Ministers and Secretaries

3) Its influence is proportionate to its formal status

(A) 1

(B) 2

(C) 3

(D) 1, 2, 3

**73.** క్యాబినెట్ సచివాలయం యొక్క పాత్ర :

(A) సమన్వయం

(B) ఇతర మంత్రిత్వ శాఖల పై ప్రభావం చూపడం

(C) కేంద్రీకృతం

(D) పైన పేర్కొన్నవన్నీ

**74.** ఎ : ప్రభుత్వ పరిధి పెరగడంవల్ల క్యాబినెట్ సచివాలయం ప్రాముఖ్యం పెరిగింది

ఆర్: సాంకేతికత పురోగతి చెందడం వల్ల ప్రభుత్వ ఏజన్సీల ఏర్పాటుకు దోహదమ్మైంది

(A) ఎ మరియు ఆర్ రెండూ సరియైనవి మరియు ఆర్ ఎ కు సరియైన వివరణ

(B) ఎ మరియు ఆర్ రెండూ సరియైనవే. కాని ఆర్ ఎ కు సరియైన వివరణ కాదు

(C) ఎ సరియైనది. కాని ఆర్ తప్పు

(D) ఎ తప్పు కాని ఆర్ సరియైనది

**75.** ఈ క్రింది వాటిలో క్యాబినెట్ సచివాలయానికి సంబంధించి ఏది సరియైనది ?

1) ఇతర మంత్రిత్వ శాఖల పై పర్యవేక్షణ పాత్రను నిర్వహించడం

2) మంత్రుల, కార్యదర్శుల అధికారాలను క్షీణింపచేయడమే ఉద్దేశం

3) క్యాబినెట్ సచివాలయం తన లాంఛనప్రాయమైన హోదాకు సమాననిష్పత్తిలో ప్రభావాన్ని చూపుతుంది

(A) 1

(B) 2

(C) 3

(D) 1, 2, 3

StudentBounty.com

**Space for Rough Work**